క్లుప్తంగా

రిటైర్డ్ ఉద్యోగులు ఈకేవైసీ చేయించుకోవాలి

నిడదవోలు రూరల్: రిటైర్డ్ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆధార్‌తో పాన్‌కార్డు అనుసంధానం, ఈకేవైసీ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిడదవోలు శాఖ అధ్యక్షుడు జీవీఎస్ కృష్ణారావు సూచించారు. పట్టణంలోని మానవత సంస్థ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుందుల ప్రభాకరం, కార్యదర్శి జీవీవీ ప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగులు కె.కృష్ణమూర్తి, ఎంబీకే వాసుదేవరావు, ఎంఎస్ నాగేశ్వరరావు, వివేకానందస్వామి, కమలాకరరావు తదితరులు పాల్గొన్నారు.

మైక్ సెట్ బహూకరణ



మైక్ సెట్ బహూకరిస్తున్న నిమ్మలపూడి ప్రసాద్

నల్లజర్ల: రిటైర్డు ఉద్యోగుల సంఘానికి నల్లజర్లకు చెందిన నిమ్మలపూడి ప్రసాద్ రూ.16 వేల విలువైన మైక్ సెట్‌ను బహూకరించారు. రిటైర్డు ఉద్యోగుల సంఘ సమావేశం ఆ సంఘాధ్యక్షుడు ఐవీ సత్యం అధ్యక్షతన శనివారం స్థానిక సహకార సంఘ సమావేశ మందిరంలో జరిగింది. ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు బకాయి పడిన కరవుభత్యం, పీఆర్సీ ఎరియర్స్ వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులపై పూర్తిస్థాయి నగదు రహిత సేవలు అందించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. కార్యక్రమంలో కార్యదర్శి ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అలీ సాహెబ్, ప్రభుదాస్, నెక్కలపూడి ప్రతాప్, ఐడీవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మోడ్రన్ ఎస్టేట్‌లో కంచి స్వామీజీ పూజలు



కొవ్వూరుపాడు మోడ్రన్ ఎస్టేట్‌లో పూజలు చేస్తున్న విజయేంద్ర సరస్వతి స్వామీజీ

గోపాలపురం: మండలంలోని కొవ్వూరుపాడు మోడ్రన్ ఎస్టేట్‌లో శనివారం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పూజలు నిర్వహించారు. హుకుంపేట హోతా శ్రీరామచంద్రమూర్తి ఇంటి వద్ద హోమం, సువాసినీ వ్రతం పూర్తి చేసుకున్న అనంతరం కొవ్వూరుపాడులోని ఎం.శ్రీనివాసరావు, రాంబాబు సోదరుల ఎస్టేట్‌లో గోపూజ, హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, సర్పంచ్ చిలకా లక్ష్మణస్వామి, ఎస్‌కె వల్లీ, చోరగుడి రాజాబాబు, కొవ్వూరుపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం.. 21 మందికి గాయాలు

దేవరపల్లి: దేవరపల్లి వీధుల్లో శుక్రవారం రాత్రి పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలోకి చొరబడింది. అక్కడ జరుగుతున్న వివాహ వేడుకలకు హాజరైన వారిపై దాడి చేసి 16 మందిని గాయపరిచింది. స్థానిక పీహెచ్‌సీలో ఏఆర్‌వీ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో వారిని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం ఆరుగురు వ్యక్తులు కుక్క కాటుకు గురి కావడంతో హుటాహుటిన కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుక్క దాడిలో మొత్తం 21 మంది తీవ్రంగా గాయపడ్డారు.

దాడి ఘటనలో ఐదుగురిపై కేసు

చాగల్లు: స్థలం వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తి పై ఐదుగురు దాడి చేసి గాయపరిచారు. మండలంలోని చిక్కాల గ్రామంలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు చాగల్లు ఎస్సై సీహెచ్‌వీ రమేష్ శనివారం తెలిపారు. ఈ గ్రామానికి చెందిన నేరిగొండల రామకృష్ణపై అదే గ్రామానికి చెందిన సలా వెంకటేశులు మరో నలుగురు వ్యక్తులు కలిసి దాడి చేశారు. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

వారిద్దరినీ భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఎమ్మెల్యే తలారి విజ్ఞప్తి
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై అవగాహన



ఎంపీటీసీ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి. పక్కనే ఎమ్మెల్సీ అభ్యర్థి కవురు శ్రీనివాస్ తదితరులు

దేవరపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాదించిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంగా రవీంద్రలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులను కోరారు. ఈ నెల 13న కొవ్వూరులో నిర్వహించే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు వినియోగంపై శనివారం దేవరపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 77 ఓట్లు ఉన్నాయని, 13వ తేదీ ఉదయం 10 గంటలకు కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. తొలి ప్రాధాన్య ఓటు కవురు శ్రీనివాస్‌కు, రెండో ప్రాధాన్య ఓటును వంకా రవీంద్రకు వేసి వారిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నమోనా బ్యాలెట్‌ను ఎంపీటీసీ సభ్యులకు అందించి, పోలింగ్ నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలిచాక గోదావరి జలాలను శుద్ధి చేసి మెట్ట ప్రాంతానికి తాగునీరుగా అందించేందుకు ఎమ్మెల్యే తలారి, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తానన్నారు. ఉదయం 10 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని కోరారు. సమావేశంలో దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు కూచిపూడి సతీష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కడలి హైమావతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు బందోబస్తు

కొవ్వూరు: ఈ నెల 13న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ ప్రకటించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రం నుంచి వంద మీటర్ల దూరం వరకూ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు.

మండల సమావేశం నుంచి టీడీపీ సభ్యుల వాకౌట్

కొవ్వూరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తమ శాఖల పరిధిలో చేపడుతున్న పనుల పురోగతి గురించి అధికారులు వివరించారు.ఎ మ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఇన్‌చార్జ్ ఎంపీడీవో కె.ప్రసన్నకుమార్ ప్రకటించారు. మండల పరిషత్ నిధుల కేటాయింపులో టీడీపీ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలను విస్మరిస్తున్నారని టీడీపీ సభ్యుడు యలమర్తి రాంబాబు ఆరోపించారు. ఆ పార్టీ సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు కం రైలు వంతెనపై ట్రాఫిక్‌జామ్

కొవ్వూరు: రోడ్డు కం రైలు వంతెనపై శనివారం ఆర్టీసీ బస్సు బ్రేక్ డౌన్ కావడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. వివాహ ముహూర్తాలు ఉండడంతో రాజమహేంద్రవరం–కొవ్వూరు మధ్య వందలాది వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. డీఎస్పీ వీఎస్ఎస్ వర్మ అదే సమయంలో ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మారెమ్మ ఆలయ, విగ్రహ ప్రతిష్ఠాపన

ఉండ్రాజవరం: వేలివెన్ను గ్రామంలో మారెమ్మ వారి నూతన ఆలయ ప్రారంభోత్సవాన్ని భక్తులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో మారెమ్మ వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య అమ్మవారికి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ప్రాంగణంలో అన్నసమారాధన జరిగింది.

విజ్జేశ్వరంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయం

నిడదవోలు రూరల్: విజ్జేశ్వరం గ్రామదేవత మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సర్పంచ్ తిక్కా శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి దంపతులు పీటలపై కూర్చొని శాస్త్రోక్తంగా పూజలు చేశారు.

రామకృష్ణ సేవాసమితిలో భక్త సమ్మేళనం

నిడదవోలు శ్రీరామకృష్ణ సేవా సమితిలో భక్త సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వినిశ్చలానంద స్వామీజీ, గంగవరం శ్రీదేవిలు భక్తులకు తమ సందేశాలు ఇచ్చారు.

లే ఆఫ్ పొడిగింపుపై కార్మికుల ఆందోళన



జీటీపీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

కొవ్వూరు: సీతంపేటలోని గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రం (జీటీపీఎస్) కార్మికులు శనివారం ఆ కేంద్రం గేటు ఎదుట ఆందోళన నిర్వహించారు. లే ఆఫ్‌ను పొడిగిస్తూ ఆ సంస్థ లేబర్ కమిషనర్‌కు రాతపూర్వకంగా లేఖ పంపడాన్ని నిరసిస్తూ వారీ ఆందోళన చేశారు. జీటీపీఎస్ మూసివేతతో ఆ సంస్థ నిర్మాణ దశ నుంచి పనిచేస్తున్న తాము కుటుంబాలతో వీధిపడ్డామని ఈ సందర్భంగా కార్మికులు పేర్కొన్నారు. గెయిల్ గ్యాస్ ధరలు పెంచిన కారణంగా గతేడాది అక్టోబర్ ఒకటో తేదీ నుంచి సంస్థను షట్‌డౌన్ చేశారన్నారు. అదే ఏడాది నవంబర్ 1 నుంచి సంస్థకు లే ఆఫ్ ప్రకటించారన్నారు. గ్యాస్ ధరలు తగ్గితే సంస్థను నడుపుతామంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో తమకు ఎలాంటి సమాచారం లేకుండా 45 రోజుల లోపు లేబర్ కమిషనర్ ఏలూరు వారికి మళ్లీ రాతపూర్వకంగా లేఆఫ్ చేస్తున్నట్లు పంపించడం దుర్మార్గమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. లే ఆఫ్‌ను కొనసాగిస్తే 1947 చట్టం ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులకు, కార్మికులకు సగం వేతనం చెల్లించాలన్నారు. ప్లాంటును మూసివేస్తే చట్ట ప్రకారం కార్మికులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్, నష్టపరిహారం వంటివి చెల్లించాలన్నారు. కార్మికుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించాలని కార్మిక సంఘం నేతలు కోరారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోను ప్రాణాలను పణంగా పెట్టి సంస్థను నడిపించామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.సూర్యనారాయణ, అడ్వైజర్ టి.రాంబాబు, ఉపాధ్యక్షుడు వి.రమణ, కోశాధికారి వి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలకు 212 మంది హాజరు

కొవ్వూరు: ఏబీఎస్ అండ్ పీఆర్ఆర్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు 212 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. విశాఖపట్నం, హైదరాబాద్‌లకు చెందిన దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులు సీహెచ్ పూర్ణప్రసాద్ (హెచ్ఆర్) ఎ.రాజేష్ (హెచ్ఆర్), బి.తరుణ్ తేజలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీఎస్సీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఫార్మసీ, కెమికల్ ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణులైన, ప్రస్తుతం కళాశాల్లో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు మౌఖిక ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వీ సుబ్బారావు, ప్రాంగణ ఎంపిక అధికారి కె.సూరిబాబు, పీజీ డైరెక్టర్ సీహెచ్ చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ వై.రమేష్, అధ్యాపకులు ఇంటర్వ్యూలను పర్యవేక్షించారు.

అనంతపల్లిలో పెంకుటిల్లు దగ్ధం

నల్లజర్ల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అనంతపల్లిలో శనివారం ఉదయం ఓ పెంకుటిల్లు పైభాగం పూర్తిగా దగ్ధమైంది. వలిరెడ్డి సింహాచలం అనే వ్యక్తికి చెందిన ఇంట్లోని ఫ్రిజ్ వద్ద తొలుత మంటలు మొదలయ్యాయి. ఆ మంటలు క్రమంగా ఇంటిపై భాగానికి ఎగబాకి అంటుకోవడంతో ఇంటి పై భాగం పూర్తిగా కాలిపోయింది. స్థానికులు ఇంట్లోని సామగ్రిని బయటకు తీసుకువచ్చారు. తాడేపల్లిగూడెం అగ్నిమాపక అధికారి శ్యామ్‌కుమార్ తమ సిబ్బందితో వచ్చి మంటలు పక్కనే ఉన్న ఇళ్లకు అంటుకోకుండా అదుపు చేశారు. రూ.లక్ష ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేశారు. తహసీల్దారు వి.కిశోర్‌కుమార్, గ్రామ పెద్దలు బంక అప్పారావు, బళ్ళ నాని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

పల్లంట్లలో తెల్లకాకి



కొబ్బరిచెట్టుపై తెలుపు రంగు కాకి

దేవరపల్లి: పల్లంట్ల గ్రామంలోని బలుసు సత్యనారాయణకు చెందిన కొబ్బరి తోటలో శనివారం వింత కాకి దర్శన మిచ్చింది. సాధారణంగా కాకులు నలుపు రంగులో ఉంటాయి. అయితే తెలుపు రంగు కాకి కనిపించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఉండ్రాజవరం: భర్త మద్యానికి బానిస కావడంత భార్య అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో భర్త అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మండలంలోని పాలంగి గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనపై ఉండ్రాజవరం ఎస్సై రామారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాలంగికి చెందిన నాగులపల్లి సత్యనారాయణ (38) బిల్డింగ్ వర్కర్‌గా పనిచేస్తుంటాడు. అతడికి మద్యం అలవాటు ఉండడంతో ఆ విషయమై భార్య అతడు తరచూ గొడవలు పడేవారు. శుక్రవారం మద్యం సేవించిన భర్తతో గొడవ పడిన భార్య తన ఇద్దరు ఆడ పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది. దాంతో మనస్థాపం చెందిన సత్యనారాయణ శుక్రవారం రాత్రి అధిక మద్యం సేవించి ఇంటికి చేరుకున్నాడు. శనివారం తెల్లవారినా ఎంత సేపటికీ అతడు బయటకు రాలేదు. దాంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చి తలుపులు తీయగా సత్యనారాయణ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయిన స్థితిలో ఉన్నాడు. దీనిపై మృతుడి తండ్రి నర్సింహమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్ నెం.08814-224482

29 ఋణగ్రహీత : శ్రీ అల్లూరి లక్ష్మీ నారాయణ మహేష్ వర్మ, తండ్రి. బంగారయ్య. డి.నెం.1-7/ఎ, రాజులవారివీధి, సుబ్బంపూలి, ఇరగవరం మండలం, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీ దాట్ల వెంకట రాజు, తండ్రి దాట్ల రామచంద్రరాజు, ఇ.నెం.0630, డి.ఎన్.ఆర్.కాలేజీ రోడ్డు, బాలజ్యోతి స్కూల్ వెనుకవైపు, శ్రీరామపురం, భీమవరం-534202, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి సొమ్ము : రూ.58,65,604/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం వద్ద గల, ఆర్.ఎస్.నెం.202/1,3 లోని అంబికా కాంప్లెక్స్, డోర్ నెం.3-9-45/21 లో గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులోని కమర్షియల్ షాప్ శ్రీ దాట్ల వెంకట రాజు గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : 5-00 అంగు ఉమ్మడి దారి. 23-00" అంలు, తూర్పు : ఈ ఆస్తి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ & నంబూరి సత్యనారాయణ రాజు యొక్క షాపు 14-9" అంలు, దక్షిణం : ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ & పొట్లూరి యొక్క భవనం భాగం 23-00" అంలు. పడమర : 4-6" అంల వెడల్పు గల ఉమ్మడి దారి 14-9" అంలు.
రిజర్వు ధర : రూ.35,00,000/- | ధరావత్తు : రూ.3,50,000/-

30 ఋణగ్రహీత : మెస్సర్స్ కళ్యాణ చక్రవర్తి ఏజెన్సీస్, ప్రొప్రయిటర్ : జవ్వాది సమ్మెక్కలి, డి.నెం.176, వీధి నెం.240, కరుమూరివారి వీధి, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా. ప్రొప్రయిటర్ : శ్రీమతి జవ్వాది సమ్మెక్కలి, భర్త. శ్రీ జవ్వాది వెంకట రామయ్య, 20-3/13-2, బొల్లావారి వీధి, వార్డు నెం.9, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీ జవ్వాది వెంకట రామయ్య, తండ్రి. శ్రీ వెంకట సుబ్బారావు, 20-3/13-2, బొల్లావారి వీధి, వార్డు నెం.9, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి సొమ్ము : రూ.53,95,115.74 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పాలకొల్లు, బొల్లావారి వీధి, వార్డు నెం.9., డి.నెం.20-3-13/2 వద్ద గల 97.00 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన స్థలం & భవనం శ్రీ జవ్వాది వెంకట రామయ్య గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : జవ్వాది వెంకట లక్ష్మయ్య యొక్క భవనం గోడ, తూర్పు : బి. వెంకట శ్రీరామ మోహన రావు గారికి విరాళంగా ఇచ్చిన ఆస్తి గోడ, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, పడమర : జవ్వాది వెంకట పాపరాజు యొక్క ఆస్తి గోడ.
రిజర్వు ధర : రూ.64,50,000/- | ధరావత్తు : రూ.6,45,500/-

31 ఋణగ్రహీత : శ్రీ చిప్పమిల్లి వెంకట సుబ్బయ్య, తండ్రి : సి.హెచ్.కృష్ణమూర్తి, ఇంటి నెం.7-40, బాలాజీరావు పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, ఉండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534199. హామీదారులు : 1) శ్రీ కొంత్రోతు భాను భాస్కర రావు, తండ్రి : అప్పలస్వామి, 3-26/1, కొండ్రుడు పేట, రామాలయం దగ్గర, ఉండి మండలం, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా-534199, 2) శ్రీమతి చిప్పమిల్లి భాగ్య లక్ష్మి, భర్త : వెంకట సుబ్బయ్య, ఇంటి నెం.7-40, బాలాజీ రావు పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, ఉండి. ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534199.
బకాయి మొత్తం : రూ.71,29,660.91 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : పశ్చిమగోదావరి జిల్లా. ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయితీ & గ్రామము. డి.నెం.5-127, 5-149 సమీపంలో, ఆర్.యస్.నెం.899/5ఎ1 లో 96 చ.గ.లు విస్తీర్ణం గల ఓపెన్ ప్లాటు ఆస్తి శ్రీ కొంత్రోతు భాను భాస్కర రావు, తండ్రి : అప్పలస్వామి గారి పేరున గల ఆస్తి హద్దులు : ఉత్తరం : ఉండి ప్రధాన కాలువ కు చేరు యున్న రోడ్డు, తూర్పు : ఎ.పద్మ గారి ఆస్తి, దక్షిణం : కోలేటి సుదర్శన రావు గారి ఆస్తి, పడమర : అమ్మకందారు (కొంత్రోతు భాను భాస్కర రావు) గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.11,67,000/- | ధరావత్తు : రూ.1,16,700/-
ఐటమ్ నెం.2 : పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయితీ & గ్రామము పరిధిలో డి.నెం.8-20, 8-44/2 (పాత), 8-54 (కొత్త)లో గల (35 చ॥గ॥లు + 40.50 చ॥గ॥లు + 16.00 చ॥గ॥లు) మొత్తము 111.5 చ॥గ॥లు విస్తీర్ణంలో ఉన్న త్రిండి అంతస్తు యొక్క నివాస యోగ్యమైన భవనము శ్రీమతి చిప్పమిల్లి భాగ్య లక్ష్మి, భర్త : వెంకట సుబ్బయ్య గారి పేరున గల ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : రాజ వీధి (రోడ్డు). తూర్పు : యారగిరి జోజి రాము మూర్తి గారి ఆస్తి. దక్షిణం : రాజా వీధి (రోడ్డు), పడమర : కండుల రంగా గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.24,94,000/- | ధరావత్తు : రూ.2,49,400/-

32 ఋణగ్రహీత : శ్రీ దాసరి డాక్టర్ బాబు, తండ్రి : శామ్యూల్, చర్చి దగ్గర, పట్టిపర్రు-534267, పోడూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా
హామీదారు : శ్రీ కాపిరెడ్డి శామ్యూల్ క్రిస్టోఫర్, తండ్రి : శ్రీ జాకబ్ అగస్టీయన్, డి.నెం.4-4-30/1. క్రిస్టియన్ పేట, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.40,61,761/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఏలూరు. ఆర్.ఆర్.పేట. వాసా వారి వీధి. శ్రీ తిరుపతమ్మ గుడి దగ్గర. డి.నెం.23/బి-7-20/1. టి.యస్.నెం.101/57 లోని 96.50 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఆర్‌సిసి భవనము శ్రీ దాసరి డాక్టర్‌బాబు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ నెం.2379/2011 లోని ఐటమ్ నెం.2 వారి ఉమ్మడి గోడ, దక్షిణం : రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ నెం.2379/2011 లోని 4-6 వ్యక్తుల ఆస్తి, పడమర : వసుపతి గురువులు గారి ఆస్తి. ఉత్తరం : పొక్కురాజుల ఆస్తి
రిజర్వు ధర : రూ.27,25,000/- | ధరావత్తు : రూ.2,72,500/-

33 ఋణగ్రహీత : శ్రీ ఎలిపిన జాన్ విజయకర్, తండ్రి : విష్ణు సుబ్బారావు, డి.నెం.16-10-10, బాపూజీనగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు : శ్రీ కట్టా సత్యకుండు, భర్త : వెంకట రామకృష్ణ, డి.నెం.8-12. పిట్టల వేమవరం రోడ్డు. వడలి, పెనుగొండ మండలం, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం : రూ.69,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్‌ఆర్‌ఓ. & మండలం పరిధిలో కొండ్రుప్రోలు రెవెన్యూ గ్రామము, అంధకవిపారిపాలెం గా పిలువబడే ఆర్‌ఎస్ నెం.310 వద్దగల మొత్తము ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్‌ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.91 సెంట్లు భూమి ఏలూరు ఆర్.డి.ఓ వారి డి.డిస్ నెం.1882/2014 (ఎన్‌డీజీ) తేది.24.11.2014. ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్పు చేయబడిన. సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ ప్లాటులో గల భూమి యొక్క ఆస్తి.
ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-4 యొక్క స్థలం 7-46", దక్షిణం : 30 అడుగుల వెడల్పు గల రోడ్ 39'-3", పడమర : కాశ్శపగడ వెంకయ్య గారి భూమి 75-0", ఉత్తరం : ఇతరుల భూమి 33-"0".
ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-3 యొక్క స్థలం 46-0", దక్షిణం : ఇతరుల భూమి 45'-5". పడమర : కాశ్శపగడ వెంకయ్య గారి స్థలం 45-2", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 41-"8" చ॥గ॥లు.
ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-6 యొక్క స్థలం 46-"8", దక్షిణం : ఇతరుల భూమి 33'-0", పడమర : ప్లాటు నెం.-2 యొక్క స్థలం 46'-0", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 33-'0".
ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-5 యొక్క స్థలం 73-"10", దక్షిణం : 30 అడుగుల రోడ్ 33-"0"., పడమర : ప్లాటు నెం.-1 యొక్క స్థలం 74'-5", ఉత్తరం : 33 అడుగుల రోడ్ 33-'0".
ఈ పై హద్దుల మధ్య మొత్తం 961.60 చ॥గ॥లు ఆస్తి నెం-1 నుండి ఆస్తి -4 వరకు అన్ని అనుభుక్త హక్కులతో.
రిజర్వు ధర : రూ.36,80,000/- | ధరావత్తు : రూ.3,68,000/-

34 ఋణగ్రహీత : శ్రీ మల్లిరెడ్డి జోరబాబు, తండ్రి : శ్రీ భాస్కరరావు, డో.నెం. 2-163, రెడ్డివారి వీధి. కాకుల ఇల్లిండ్రపర్రు, ఇరగవరం మండలం, తణుకు-534211, ప.గో॥ జిల్లా
హామీదారు : శ్రీమతి పాతూరి సీతాదేవి, భర్త : లేటు వెంకటరావు, డో.నెం.35-20-1. బ్యాంకు కాలనీ. గురుకుల స్కూల్. తణుకు-534211. ప.గో॥ జిల్లా.
బకాయి సొమ్ము : రూ.65,09,558.10 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మున్సిపాలిటీ ఏరియా, డి.నెం. 35-16-1, ఆర్.ఎస్. నెం. 73/8 వద్ద 1033 చ॥గ॥ల విస్తీర్ణం కల నివాస ఖాళీ భూమి యూనిట్టు ఆస్తి శ్రీ పాతూరి సీతాదేవి గారి పేరున ఉన్నది.హద్దులు : ఉత్తరం : పోతిరెడ్డి వెంకటరత్నమ్మ గారి స్థలం, తూర్పు : నంది సత్యనారాయణ గారి స్థలం, దక్షిణం : సర్కారు పుంత, పడమర : పాతూరి వెంకటరావు గారి స్థలం.
రిజర్వు ధర : రూ.1,00,00,000/- | ధరావత్తు : రూ.10,00,000/-

35 ఋణగ్రహీత : శ్రీ ముత్యాల దుర్గాప్రసాద్, తండ్రి. పుల్లారావు, డి.నెం.1-3-18/20, సత్య కృష్ణ హోమ్స్. సూర్యనారాయణపురం, భీమవరం-2
హామీదారు : శ్రీమతి ముత్యాల దుర్గా నాగ అమూల్య, భర్త. శ్రీ ముత్యాల దుర్గా ప్రసాద్, డి.నెం.1-3-18/20, సత్య కృష్ణ హోమ్స్, సూర్యనారాయణపురం, భీమవరం-2
బకాయి మొత్తం : రూ.46,28,426/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప.గో॥జిల్లా, భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ ఏరియా వద్ద గల ఆర్.ఎస్.నెం.68/8 లోని 1800 చ॥అ॥లు ప్లింత్ ఏరియా నందు కామన్ ఏరియాతో గల "సత్య కృష్ణ హోమ్స్" అను బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.డి-1 లో గల నివాసయోగ్యమైన 3 బెడ్ రూమ్ ఫ్లాట్ కలదు. హద్దులు : తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.డి-1, డి-2 కి మధ్య ఓపెన్ డక్ట్, పడమర : ఫ్లాట్ నెం.1 మరియు 2, ఉత్తరం : పిఎస్ఆర్ సత్యనారాయణ రాజు గారికి చెందిన స్థలం.
రిజర్వు ధర : రూ.47,46,600/- | ధరావత్తు : రూ.4,74,660/-

36 ఋణగ్రహీత : శ్రీమతి పల్లమిల్లి అమ్మాజీ, భర్త : నారాయణరెడ్డి, ఫ్లాట్ నెం.ఎఫ్2, మొదటి అంతస్తు, సత్య స్వీహా సెంట్రల్ అపార్ట్‌మెంట్, ఆలమూరి వారి వీధి, తణుకు-534211,
హామీదారుడు : శ్రీ పల్లమిల్లి నారాయణరెడ్డి, తండ్రి : వెంకట రెడ్డి, ఫ్లాట్ నెం.ఎఫ్2, మొదటి అంతస్తు, సత్య స్వీహా సెంట్రల్ అపార్ట్‌మెంట్, ఆలమూరి వారి వీధి, తణుకు-534211.
బకాయి మొత్తం : రూ.69,67,632/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : తణుకు, తణుకు మున్సిపాలిటీ, ఆర్.ఎస్.నెం.67/1ఎ, మొదటి అంతస్తు లోని మొత్తం 1150 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 1105 చ॥గ॥ల విస్తీర్ణంలో 35 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అవిభక్తపు వాటాతో కూడిన "సత్య స్వీహా సెంట్రల్ అపార్ట్‌మెంట్" లోని నివాసిత ఫ్లాట్ నెం.ఎఫ్-2 శ్రీమతి పల్లమిల్లి అమ్మాజీ గారి పేరున గలదు. హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.40,50,000/- | ధరావత్తు : రూ.4,05,000/-

37 ఋణగ్రహీత : శ్రీ పెన్మత్స శ్రీనివాస రాజు, తండ్రి : రామభద్రరాజు, డి.నెం.7-7-5, పరసయ్య అగ్రహారం, పాత క్రైస్ట్ హాస్పిటల్ దగ్గర, భీమవరం, ప.గో.జిల్లా
హామీదారు : నడింపల్లి వర్మఖాళరాజు, తండ్రి : శ్రీరామచంద్రరాజు, ఇంటి నెం.3-113, సి.పి.రోడ్డు, సూపర్ బజారు దగ్గర, పెంటపాడు మండలం, గొరగనమూడి - 534244, ప.గో.జిల్లా
బకాయి మొత్తం : రూ.72,84,188/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : భీమవరం మున్సిపల్ ఏరియా, బలుసుమూడి, డి.నెం.26-9-80 దగ్గరలో, ఆర్.ఎస్ నెం.65/ఏ మరియు 66/1ఎ1లో మొత్తము ఎకరా.4.50 సెంట్లలో ఎకరా.0.36 సెంట్లు నందలి ఎకరా.0.07 1/2 సెంట్లలో పడమర వైపున 181.50 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ పెన్మత్స శ్రీనివాస రాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : వీరమల్లు వెంకటరమణ గారికే అమ్మబడిన స్థలం-40", పడమర : కోట సత్యనారాయణ & ఇతరుల స్థలము మరియు ఈ స్థలమునకు దారి 40", ఉత్తరం : కే.కేశవ & ఇతరుల స్థలం 40.00", దక్షిణం : వుయ్యూరు రాఘవమ్మ & ఇతరుల యొక్క స్థలము 40.00".
రిజర్వు ధర : రూ.61,71,000/- | ధరావత్తు : రూ.6,17,100/-

38 ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ కంచెర్ల ఆద్రినారాయణ, 10/3-12, 2వ లేన్, బ్రాడీపేట, పాలకొల్లు. మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1) శ్రీ కంచర్ల ఆద్రి నారాయణ, తండ్రి : రాజారావు, 38/3/22, మహాలక్ష్మి రెసిడెన్సీ, కారుమూరి వారి వీధి, పాలకొల్లు, ప్రొప్రయిటర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534260. 2) కంచర్ల యస్.పి.రాజేష్‌కుమార్, తండ్రి : కంచర్ల ఆద్రి నారాయణ. 38/3/22, మహాలక్ష్మి రెసిడెన్సీ, కారుమూరి వారి వీధి. పాలకొల్లు, ప్రొప్రయిటర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534260. హామీదారులు : 1) శ్రీ కంచర్ల ఆద్రి నారాయణ, తండ్రి : రాజారావు, 38/3/22, మహాలక్ష్మి రెసిడెన్సీ, కారుమూరి వారి వీధి, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534260, 2) కంచర్ల యస్.పి.రాజేష్‌కుమార్, తండ్రి : కంచర్ల ఆద్రి నారాయణ, 38/3/22, మహాలక్ష్మి రెసిడెన్సీ, కారుమూరి వారి వీధి, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534260. శ్రీమతి కంచర్ల లలితాదేవి, భర్త : కంచర్ల ఆద్రి నారాయణ, 38/3/22, మహాలక్ష్మి రెసిడెన్సీ, కారుమూరి వారి వీధి, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534260.
బకాయి మొత్తం : రూ.1,13,18,382.62 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : 1) ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు టౌన్ మరియు మున్సిపల్ ఏరియా వద్ద ఆర్.యస్.నెం.210, టి.యస్.నెం.568, వార్డు నెం.19 (క్రొత్త), 10 (పాత) లోని 307.50 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో డి.నెం.38-3-20/5, 38-3-22 మరియు 38-3-21లతో గల "మహాలక్ష్మి రెసిడెన్సీ" నందు 40.00 చ.గ.లు అవిభాజ్యపు వాటా, కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌లతో సహా 1162.62 చ.అడుగులు ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులోని ఫ్లాటు నెం.502 యావదాస్తి. శ్రీ కంచెర్ల ఆద్రి నారాయణమూర్తి మరియు 2 శ్రీమతి కంచెర్ల లలితాదేవి గార్ల పేరున కలదు. హద్దులు : తూర్పు : అద్దేపల్లి వెంకట సత్యనారాయణ గారి ఆస్తి మరియు ఆద్రి సత్యనారాయణ మూర్తి మరియు అమ్మకందారుల మిగిలిన ఆస్తి, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, పడమర : కారుమూరి లలితా సాధుని లక్ష్మి గారి ఆస్తి మరియు ఆద్రి సత్యనారాయణ మూర్తి మరియు మరియు అమ్మకందారుల ఆస్తి, ఉత్తరం : ప్లాటు నెం.501, కామన్ కారిడార్ మరియు ఉమ్మడి లిఫ్ట్.
రిజర్వు ధర : రూ.34,59,000/- | ధరావత్తు : రూ.3,45,900/-
2) పాలకొల్లు, కోడిగట్టు, పరస్పర శిశుమందిర్ సమీపాన, టి.యస్.నెం.570/2, డి.నెం.11-5-6 సమీపంలో 174.22 చ.గ.లు (వాస్తవ ఏరియా 156.44 చ.గ.లు) విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న భవనము సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన యావదాస్తి శ్రీ కంచెర్ల ఆద్రి నారాయణ మూర్తి గారి పేరున కలదు.
రిజర్వు ధర : రూ.47,96,000/- | ధరావత్తు : రూ.4,79,600/-
3) పాలకొల్లు, కోడుగట్టు, వార్డు నెం.3, టి.ఎస్.నెం.570/2, డి.నెం.11-5-6 దగ్గరలో 121-3-33 చ॥గ॥ల విస్తీర్ణంలో గల సమాన నిష్పత్తిలో ఉన్న నివాస ఖాళీ స్థలం శ్రీ కంచెర్ల లలితా దేవి గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఇతరుల స్థలం, దక్షిణం : కంచెర్ల వెంకట శ్రీ రామారావు గారి స్థలం పడమర : 20 అ॥ వెడల్పు రోడ్డు మొ॥ ఐటమ్ నెం.3, ఉత్తరం : కంచెర్ల ఆద్రినారాయణ గారి స్థలం.
రిజర్వు ధర : రూ.28,40,000/- | ధరావత్తు : రూ.2,84,000/-

39 ఋణగ్రహీత : శ్రీ తరవట్ల వీరాస్వామి, తండ్రి : రవి కుమార్, డి.నెం.33-6-13, అచ్యుగట్లపాలెం. చిత్రాయి చెరువు గట్టు, 17వ వార్డు, పాలకొల్లు-534260.
హామీదారు : శ్రీ దాసరి డాక్టర్‌బాబు, తండ్రి : శామ్యూల్, చర్చి వీధి దగ్గర, పట్టిపర్రు-534267, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.40,38,921/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఏలూరు, ఆర్.ఆర్.పేట, వాసా వారి వీధి, శ్రీ తిరుపతమ్మ గుడి దగ్గర, డి.నెం.23/బి-7-20/1, టి.యస్.నెం.101/57 లోని సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన 89.5 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఆర్‌సిసి భవనము శ్రీ దాసరి డాక్టర్‌బాబు గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ నెం.2379/2011 లోని 1-6 వ్యక్తుల ఆస్తి, దక్షిణం : దాసరి డాక్టర్‌బాబు గారి ఆస్తి, తూర్పు : రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ నెం.2379/2011 లోని ఐటమ్ నెం.2 వారి ఉమ్మడి గోడ, పడమర : వసుపతి గురువులు గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.27,25,000/- | ధరావత్తు : రూ.2,72,500/-

40 1) ఋణగ్రహీత : శ్రీ జైనపాలెపు ఈశ్వర దుర్గా ప్రసాద్, తండ్రి. నాగరాజు. డి.నెం.3-16-1/2, రాజకుల వీధి. శివరావుపేట, భీమవరం-534202.
హామీదారు : శ్రీ ఆద్రి జయరాజు, తండ్రి. గంటయ్య, కొండలమ్మ గుడి దగ్గర, వై.ఎన్.కాలేజీ రోడ్డు, నర్సాపురం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.71,05,404.86 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : ఆద్రి జయరాజు, తండ్రి : గంటయ్య, కొండాలమ్మ గుడి దగ్గర, వై.ఎన్.కాలేజీ రోడ్, నర్సాపురం, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారుడు: జైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2. రాజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం : రూ.73,25,016.51పై. - వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా. పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్. పరిధిలోని, పాలకొల్లు మండలం. పాలకొల్లు మున్సిపల్ ఏరియా, క్రొత్త వార్డు నెం.18. పాత వార్డు నెం.27, టి.యస్.నెం.124, ఆర్.యస్.నెం.176 వద్ద 508 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్తి ఆద్రి జయరాజు గారి పేరున కలదు.
హద్దులు : ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు ఇతరులు, తూర్పు : ఆద్రి కుమార స్వామి గారి స్థలము, దక్షిణం : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, పడమర : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము.
రిజర్వు ధర : రూ.42,75,000/- | ధరావత్తు : రూ.4,27,500/-

41 ఋణగ్రహీత : శ్రీ చిర్యాల శ్రీనివాస రావు, తండ్రి : కాశీ విశ్వేశ్వర రావు, 19-10-28/6, రెడ్డి కాలనీ, మాంటిస్సోరి స్కూల్ రోడ్డు, భీమవరం. పశ్చిమ గోదావరి జిల్లా
హామీదారు : శ్రీ చిప్పమిల్లి వెంకట సుబ్బయ్య, తండ్రి : కృష్ణమూర్తి, 7-40, బాలాజీ రావు పేట, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ఉండి. ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.66,33,772.90 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, నరసాపురం రోడ్ నందలి ఆర్.ఎస్ నెం.227లో సమీప డోర్ నెం.4-12-8 వద్ద 388.66 చ.గ.లు విస్తీర్ణం గల ఐసోలంగ ప్లాట్ యావదాస్తి శ్రీ చిర్యాల శ్రీనివాస రావు గారి పేరున కలదు.
హద్దులు : ఉత్తరం : జి. అరుణారాయణ గారి ఆస్తి, తూర్పు : ఫృష్టాల రాఘవమ్మ గారి ఆస్తి , దక్షిణం : 14'-0" వెడల్పు గల ఉమ్మడి దారి, పడమర : జవ్వాది శ్రీనివాస రావు గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.41,15,000/- | ధరావత్తు : రూ.4,11,500/-

42 ఋణగ్రహీత : శ్రీ దాట్ల వెంకట రాజు, తండ్రి. రామచంద్రరాజు, డి ఎన్ ఆర్ కాలేజీ రోడ్డు, బాలజ్యోతి స్కూల్ వెనుక వైపున, శ్రీరామపురం, భీమవరం-534202, పశ్చిమ గోదావరి జిల్లా
హామీదారు : శ్రీమతి దాట్ల సువర్చల లక్ష్మి, భర్త. దాట్ల వెంకట రాజు, డి ఎన్ ఆర్ కాలేజీ రోడ్డు, బాలజ్యోతి స్కూల్ వెనుక వైపున, శ్రీరామపురం, భీమవరం-534202, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి సొమ్ము : రూ.63,00,208.22 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : భీమవరం, భీమవరం మున్సిపల్ ఏరియా వద్ద గల ఆర్.ఎస్.నెం.202/1 మరియు 201/3 నందు 1970.2 చ॥గ॥లు విస్తీర్ణంలోని 37.85 చ॥గ॥లు విస్తీర్ణంలో ఉన్న అంబికా కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులలో గల డోర్ నెం.3-9-45/21, అసెస్‌మెంట్ నెం.1074007797 లో శ్రీ దాట్ల వెంకట రాజు, తండ్రి. రామచంద్రరాజు గారి పేరున ఉన్న ఆస్తి. హద్దులు : ఉత్తరం : 5 అం॥ వెడల్పు గల ఉమ్మడి దారి 23-00", తూర్పు : ఈ ఆస్తి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ & నంబూరి సత్యనారాయణ రాజు యొక్క షాపు 14-9" అం॥లు. దక్షిణం : ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ మరియు పెన్మెత్స వెంకట రామరాజు యొక్క షాపు, పడమర : 4-6" అం॥ వెడల్పు గల ఉమ్మడి దారి 14-9" అం॥లు.
రిజర్వు ధర : రూ.35,00,000/- | ధరావత్తు : రూ.3,50,000/-

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్ నెం.08814-224482

43 ఋణగ్రహీత : శ్రీ ఆద్రి కుమారస్వామి, తండ్రి : ఆద్రి గంటయ్య, ఇ.నెం.6-194, పెద్ద రోడ్డు మోడి. కలవపూడి పోస్ట్, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
హామీదారు : శ్రీమతి ఆద్రి వెంకటరమణ, భర్త : జయరాజు. 6-194/1, మోడి గ్రామం, కలవపూడి పోస్ట్, ఆకివీడు మండలం. పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం: రూ.70,76,877/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.178, సమీప డోర్ నెం.47-2-129 వద్ద 504 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్తి ఆద్రి కుమార్ స్వామి. తండ్రి : ఆద్రి గంటయ్య గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం: పి. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి & లే అవుట్ రోడ్డు. తూర్పు : పి.వీరాజు & ఇతరుల భూమి. దక్షిణం : ఆర్.వినోద శాస్త్రి మరియు ఇతరుల భూమి, పడమర : బి.జయరాజు గారి భూమి.
రిజర్వు ధర : రూ.42,75,000/- | ధరావత్తు : రూ.4,27,500/-

44 ఋణగ్రహీత : శ్రీ మంగలొద్ది సురేంద్ర, తండ్రి : మాధవరావు, ప్రొప్రయిటర్ : శ్రీ సాయి సి ఫుడ్స్, ప్లాటు నెం.60, ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్.టి.సి.డిపో బ్యాక్ సైడ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : మంగలొద్ది రేవతి దేవి, భర్త : మంగలొద్ది సురేంద్ర, ప్లాటు నెం.60, ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్.టి.సి. డిపో బ్యాక్ సైడ్, భీమవరం, ప.గో॥జిల్లా.
బకాయి మొత్తం : రూ.52,06,149.16 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ నందలి ఆర్.యస్.నెం.125, 123/3, 4బి, 4ఎ లో సమీప డి.నెం.1-125లో ఉన్న 348 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము యావదాస్తి మంగలొద్ది సురేంద్ర గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : 20 అ॥ వెడల్పు గల ఉమ్మడి దారి అ॥ 63-00", తూర్పు : ప్లాట్ నెం.128 చెందిన స్థలం అ॥47-10", దక్షిణం : ప్లాట్ నెం.148 చెందిన స్థలం అ॥ 63-8", పడమర : 30 అ॥ వెడల్పుగల ఉమ్మడి దారి అ॥ 47-6".
రిజర్వు ధర : రూ.20,17,800/- | ధరావత్తు : రూ.2,01,780/-
ఐటమ్ నెం.2 : పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ నందలి ఆర్.యస్.నెం. 125 ఆర్.యస్.123/3, 4బి, 4ఎ లో సమీప డి.నెం.1-125లో ఉన్న 293.82 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము యావదాస్తి మంగలొద్ది సురేంద్ర గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : 20 అ॥ వెడల్పు గల ఉమ్మడి దారి అ॥ 54-8". తూర్పు : ప్లాట్ నెం.308 చెందిన స్థలం అ॥ 48-2", దక్షిణం : ప్లాట్ నెం.418 చెందిన స్థలం అ॥ 55-2". పడమర : 30అ॥ వెడల్పుగల ఉమ్మడి దారి అ॥ 48-2".
రిజర్వు ధర : రూ.17,13,600/- | ధరావత్తు : రూ.1,71,360/-

45 ఋణగ్రహీత : శ్రీ ఆత్తిగ శ్రీనివాస్, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం.ఎమ్‌ఐజి-1-128, ఏపిహెచ్‌బి కాలనీ, పాలువాయి గుడి రోడ్డు దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.
హామీదారు : శ్రీ శీలం సూర్యనారాయణ, తండ్రి : రామమూర్తి, డి.నెం.9-12-17, టీచర్స్ కాలనీ, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260
బకాయి సొమ్ము : రూ.74,49,355.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం. గునుపూడి గ్రామం. చినరంగనిపాలెం. వార్డు నెం.23 (క్రొత్త), ఆర్.యస్.నెం.251/7 లోని సమీప డోర్ నెం. ఎమ్‌ఐజి-162 వద్ద 242.77 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ భూమి ఆత్తిగ శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి. హద్దులు : ఉత్తరం : పి.వెంకటేశ్వర రావు గారి కుటుంబం యొక్క స్థలము -104 లింకులు, తూర్పు : చినపల్లి శ్రీనివాస రావు మరియు ఇతరుల స్థలము-48 లింకులు, దక్షిణం : ఆత్తిగ శ్రీనివాస్ గారి స్థలము-104 లింకులు, పడమర : కాశీపల్లి సింహాచలం గారి స్థలము-48 లింకులు.
రిజర్వు ధర : రూ.1,09,25,000/- | ధరావత్తు : రూ.10,92,500/-

46 ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ జలదుర్గ టింబర్ డిపో, ప్రొ. సింహాద్రి రామకిషోర్, డి.నెం.15-137/1. ఆర్.యస్.నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534281. ప్రొప్రయిటర్ : శ్రీ సింహాద్రి రామకిషోర్, తండ్రి : శ్రీ. యస్.వి. నరసింహారావు, డి.నెం.15-137/1, ఆర్.యస్.నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534281. హామీదారులు : శ్రీమతి సింహాద్రి జాల దుర్గ, భర్త : వెంకట నరసింహ రావు, డి.నెం.15-137/1, ఆర్.యస్.నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం. పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534281.
బకాయి మొత్తం : రూ.28,48,041.05 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ఆర్.యస్.నెం.501/9, సమీప డోర్ నెం.15-137 వద్ద 242 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము శ్రీమతి సింహాద్రి జలదుర్గ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : కోట లింగేశ్వర రావు & కీసర నాగరాజు గార్ల ఆస్తి & 12"0" వెడల్పు ఉమ్మడి మార్గము, దక్షిణం : అమ్మకందారుని ఆస్తి, పడమర : అనంతపల్లి ఫణీంద్ర రామ వెంకట సుబ్బారావు & ఇతరుల ఆస్తి, ఉత్తరం : పులపర్తి శ్రీనివాస్ గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.14,52,000/- | ధరావత్తు : రూ.1,45,200/-

ఏలూరుపాడు బ్రాంచ్ — ఫోన్ : 08816-245379

47 ఋణగ్రహీత : 1) శ్రీ అంబటి అప్పారావు, తండ్రి. అంబటి సుబ్బారావు, డి.నెం.2-30ఎ, కోట కలిదిండి, కలిదిండి, కృష్ణా-521344. 2) శ్రీ అంబటి సుబ్రహ్మణ్యం, తండ్రి. అంబటి అప్పారావు, డి.నెం.2-30ఎ, కోట కలిదిండి, కలిదిండి, కృష్ణా-521344 హామీదారు : శ్రీ సంద్యాల శివ నాగరాజు, తండ్రి. ఎస్. ఏడుకొండలు, డి.నెం.2-75/1, పి.డబ్ల్యు.డి బంగ్లా దగ్గర, కోట కలిదిండి, కలిదిండి, కృష్ణా-521344.
బకాయి సొమ్ము : రూ.13,21,450.38 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : కలిదిండి మండలం, కోట కలిదిండి, డి.నెం.2-30ఎ, ఆర్.ఎస్.నెం.954/19 వద్ద గల 217.80 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన భూమి & భవనం శ్రీ అంబటి అప్పారావు. తండ్రి. అంబటి సుబ్బారావు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : అంబటి సూర్యకాంతం యొక్క స్థలం. తూర్పు : చిట్టూరి రామారావు యొక్క స్థలం, దక్షిణం : గండికోట కనకయ్య యొక్క స్థలం, పడమర : రోడ్డు.
రిజర్వు ధర : రూ.11,70,900/- | ధరావత్తు : రూ.1,17,090/-

లజపతిరాయ్‌పేట బ్రాంచ్ (13031), పాలకొల్లు — ఫోన్ : 08814-224004

48 ఋణగ్రహీత : శ్రీ బొల్లిలి నాగ పల్లవి సాయిరామ్, తండ్రి: వి శ్రీనివాసరావు, డి.నెం.4-79, బగ్గేశ్వరం, పాలకొల్లు మండలం, సహ-దరఖాస్తుదారులు : 1) శ్రీ శ్రీనివాసరావు, తండ్రి: వి.పుల్లయ్య, డి.నెం.4-78, బగ్గేశ్వరం, పాలకొల్లు మండలం. 2) శ్రీమతి బొల్లిలి కనకదుర్గ, భర్త: వి శ్రీనివాసరావు, డి.నెం.4-103/2, బగ్గేశ్వరం, పాలకొల్లు మండలం. హామీదారు : శ్రీ కొప్పినీడి వెంకటేశ్వరరావు, తండ్రి: అప్పారావు, డి.నెం.33-1-20/10, అచ్యుగట్లపాలెం, జొన్నవారితోట, పాలకొల్లు.
బకాయి మొత్తం : రూ.4,11,033.90 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప.గో॥జిల్లా, వక్కవానిపాలెం. ఆర్ ఎస్ నెం.9/4, 9/5 లో 533-6-126 చ॥అ॥ల విస్తీర్ణం గల నివాస భూమి యావత్తు ఆస్తి. (దస్తావేజు నెం.1354/2003, తేది.17.04.2003 ప్రకారం ఆస్తి) ఐటమ్ నెం.1: పార్ట్-1 : ఆర్.ఎస్ నెం.9/4 లో 135.2.48 చ॥గ॥లకు హద్దులు : ఉత్తరం : పి. సత్య సాయిబాబు గారి యొక్క సరిహద్దు గోడ, దక్షిణం : తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన స్థలం, తూర్పు : ఐటమ్ నెం.2మరియు తమ్మిరెడ్డి వెంకట్రామయ్య యొక్క స్థలం, పడమర : పెన్మెత్స సత్య సాయిబాబు గారికి చెందిన స్థలం. పార్ట్-2 : 57-6-130 చ॥గ॥ ఉత్తరం : తమ్మిరెడ్డి వెంకటరామయ్య గారికి చెందిన స్థలం, దక్షిణం : తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు గారి నుండి కొనుగోలు చేసిన ఐటమ్ నెం.1 మరియు ఐటమ్ నెం.2, తూర్పు : ఐటమ్ నెం.3, పడమర : తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన ఐటమ్ నెం.1. పార్ట్-3 : ఆర్ఎస్ నెం.9/5లో 73.6.54 చ॥గ॥లు : ఉత్తరం : ఉమ్మడి దారి. దక్షిణం: టి.వెంకటేశ్వరరావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన ఐటమ్ నెం.3, తూర్పు : పంచాయితీ రోడ్ పడమర : ఐటమ్ నెం.2.
ఐటమ్ నెం.(2): పార్ట్-1 : 139-5-72 చ॥గ॥లు : తూర్పు : ఐటమ్ నెం.3 మరియు తమ్మిరెడ్డి సత్యనారాయణ యొక్క స్థలం, దక్షిణం : తమ్మిరెడ్డి విశ్వనాథం గారికి చెందిన సరిహద్దు గోడ పడమర : పెన్మెత్స సత్య సాయిబాబు గారికి చెందిన స్థలం, ఉత్తరం : తమ్మిరెడ్డి సత్యనారాయణ గారి నుండి కొనుగోలు చేసిన స్థలం. పార్ట్-2 : 69-5-56 చ॥గ॥లు : తూర్పు : తమ్మిరెడ్డి వెంకట సుబ్బయ్య గారి యొక్క ఐటమ్ నెం.3, దక్షిణం : తమ్మిరెడ్డి వెంకట సుబ్బయ్య గారి చెందిన స్థలం, పడమర : ఐటమ్ నెం.1, ఉత్తరం : తమ్మిరెడ్డి సత్యనారాయణ గారి నుండి కొనుగోలు చేసినఐటమ్ నెం.3. పార్ట్-3 : ఆర్ ఎస్ నెం.9/5 : తూర్పు : పంచాయితీ రోడ్ దక్షిణం: టి.వెంకట సుబ్బారావు మరియు టి శ్రీరామమూర్తి గార్లకు చెందిన స్థలం, పడమర : ఐటమ్ నెం.2, ఉత్తరం : తమ్మిరెడ్డి సత్యనారాయణ గారికి చెందిన స్థలం. మొత్తం 533-6-126 చ॥గ॥లు.
రిజర్వు ధర : రూ.19,22,000/- | ధరావత్తు : రూ.1,92,200/-

పేరుపాలెం బ్రాంచ్ (09031) — ఫోన్ నెం.08814-284144

49 ఋణగ్రహీత : శ్రీ పోతుల వీర వెంకట సర్వేశ్వరరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, ఇంటి నెం.7-155, కొండవారి మెరక, పేరుపాలెం, మొగల్తూరు మండలం, ప.గో॥జిల్లా, ఆం.ప్ర-534281.
సహ-దరఖాస్తుదారు : శ్రీ పోతుల సతీష్, తండ్రి: శ్రీ పోతుల వీర వెంకట సర్వేశ్వరరావు, ఇంటి నెం.7-155, కొండవారి మెరక, పేరుపాలెం, మొగల్తూరు మండలం, ప.గో॥జిల్లా, ఆం.ప్ర-534281.
సహ-హామీదారు : శ్రీ మేలం ఏల్లిబాబు, తండ్రి: మేలం సూర్యనారాయణ, మేలంవారిమెరక, పేరుపాలెం, మొగల్తూరు మండలం, ప.గో॥జిల్లా, ఆం.ప్ర-534281.
బకాయి మొత్తం : రూ.4,14,391/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, పేరుపాలెం గ్రామం, డి.నెం.7-155, ఆర్ ఎస్ నెం.341/3లో 217.80 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భవనం పోతుల వీర వెంకట సర్వేశ్వరరావు గారి పేరున గల యావత్తు ఆస్తినకు హద్దులు : ఉత్తరం : పోతుల వెంకటేశ్వరరావు గారి స్థలం. తూర్పు : పత్తిపాటి రామలక్ష్మి గారి స్థలం, దక్షిణం : మద్దాలరావు మరియు పోతుల రంగారావు గార్ల స్థలం, పడమర : పోతుల రంగారావు గారి స్థలం.
రిజర్వు ధర : రూ.7,06,000/- | ధరావత్తు : రూ.70,600/-

తుందుర్రు బ్రాంచ్ (09841)

50 ఋణగ్రహీత : 1) మెస్సర్స్ గాయత్రి పేపర్ ప్లేట్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సింగులూరి శేషగిరి, తండ్రి. శ్రీ వీర స్వామి, డి.నెం.1-144, హై స్కూల్ దగ్గర, కరకువాడ జొన్నలూడి గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207. 2) శ్రీ సింగులూరి శేషగిరి, తండ్రి. శ్రీ వీర స్వామి, డి.నెం.1-154, హై స్కూల్ దగ్గర, కరకువాడ జొన్నలూడి గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207. హామీదారు : శ్రీమతి సింగులూరి గోపి కృష్ణ, భర్త. సింగులూరి శేషగిరి, డి.నెం.1-154, హై స్కూల్ దగ్గర, కరకువాడ జొన్నలూడి గ్రామం. భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207.
బకాయి మొత్తం : రూ.14,44,794.41 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం నందలి, కరకువాడ జొన్నలూడి గ్రామ పంచాయితీ & గ్రామము యొక్క డి.నెం.1-154 లో గల, ఆర్.ఎస్.నెం.220/10 ప్రకారం మొత్తము 450 చ॥గ॥లలో గల 1/4 వ వంతు భాగముగా గల 115 చ॥గ॥లు మరియు 450 చ॥గ॥లలో గల 1/4 వ వంతు భాగముగా గల 112.50 చ॥గ॥ల విస్తీర్ణంతో గల నివాస భూమి కలిపి మొత్తము 227.50 చ॥గ॥లు విస్తీర్ణంతో గల నివాస భూమి మరియు అందలి భవనము శ్రీమతి సింగులూరి గోపి కృష్ణ, భర్త. సింగులూరి శేషగిరి పేరున ఉన్న హామీగా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : కొట్టి వెంకట్ రావు మరియు సత్యనారాయణ యొక్క స్థలము, దక్షిణం : కురెళ్ల సాయిబాబు యొక్క ఇల్లు, పడమర : దారి, ఉత్తరం : వైద్యులపేట యొక్క స్థలము.
రిజర్వు ధర : రూ.8,19,000/- | ధరావత్తు : రూ.81,900/-

అత్తిలి బ్రాంచి — ఫోన్ : 08819-255088

51 ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : మెస్సర్స్ అంబికా పౌల్ట్రీ ఫామ్, ప్రొ : కాకర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు, బల్లిపాడు రోడ్డు. యూనియన్ కాన్వెంట్ దగ్గర, అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. ప్రొప్రయిటర్ : శ్రీ కాకర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు, డి.నెం.8-41, పడమరవేపు, అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134, హామీదారులు : 1) శ్రీ కాకర్ల వెంకటరావు, తండ్రి : వీరాస్వామి, డి.నెం.8-131/1, పడమరవేపు, అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. 2) శ్రీ గవర దుర్గాసురేష్, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.5-120/ఎ, బల్లిపాడు గ్రామం, అత్తిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. బకాయి మొత్తం : తేది.31-003-2021 నాటికి రూ.25,19,092.28 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి గ్రామం మరియు మండలం, బల్లిపాడు రోడ్ నందు ఆర్ఎస్ నెం.307/6 వద్ద ఎ.0.38 సెంట్ల విస్తీర్ణంలో పౌల్ట్రీ షెడ్లు మరియు స్థలము యొక్క యావత్తు ఆస్తి శ్రీ కాకర్ల శ్రీనివాస్. తండ్రి: వెంకటరావు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం: హక్కుదారుల మిగిలిన భూమి, తూర్పు : బల్లిపాడు గ్రామానికి వెళ్ళు రోడ్, దక్షిణం : తంగ ఆచ్చన్న గారి సోదరి యొక్క భూమి, పడమర : చిటికిన నరసమ్మ గారి భూమి.
రిజర్వు ధర : రూ.80,82,900/- | ధరావత్తు : రూ.8,08,290/-

ఇలపకుర్రు బ్రాంచ్ — ఫోన్ : 08814-2255444

52 ఋణగ్రహీత పేరు : శ్రీ కనపర్తి సత్యనారాయణ, తండ్రి : వీరబాబు, డోర్ నెం.21-11-9/ఏ, 28వ వార్డు. సాంభువారి వీధి, భీమవరం, ఆం.ప్ర-534201,
హామీదారు : శ్రీమతి యాతం హిరణ్య శ్రీదేవి, భర్త : యాతం వీర వెంకట సూర్యనారాయణ, రాము స్వీట్స్, రెస్ట్ హౌస్ రోడ్, మావుళ్ళమ్మ గుడి ఎదురుగా. డోర్ నెం.14-6-6/1, రామాలయం సుబ్బయ్య గారి తోట, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆం.ప్ర-534201.
బకాయి మొత్తం : రూ.14,37,989.96/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం. మరియు వీరవాసరం యొక్క ఆర్ఎస్ నెం.602/2 ప్రకారం. సమీప డోర్ నెం.7-66లో ఉన్న మొత్తము 87.06 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలము మరియు అందలి ప్రతిపాదిత ఆర్‌సిసి భవనము యొక్క నిర్మాణము ఆస్తి హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్ 24.8", దక్షిణం : ముద్దాల రత్న కుమారి గారి ఇల్లు 31-9", పడమర : కమ్మిరెడ్డి కోటేశ్వరరావు గారి స్థలం 24.6". ఉత్తరం : ముద్దాల హరినాథ్ బాబు గారి గోడ 32-00".
రిజర్వు ధర : రూ.14,80,000/- | ధరావత్తు : రూ.1,48,000/-

53 ఋణగ్రహీతల పేర్లు : 1) శ్రీమతి శ్రీమంతుల విజయలక్ష్మి, భర్త : నరసింహ రావు, డి.నెం.13-7-16, 24వ వార్డు, రామాలయం సుబ్బయ్య గారి తోట, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.. 2) శ్రీ శ్రీమంతుల నరసింహ రావు, డి.నెం.13-7-16. 24వ వార్డు. రామాలయం సుబ్బయ్య గారి తోట, భీమవరం-534201. పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.,
బకాయి సొమ్ము : రూ.18,31,788.39 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ ఏరియా పరిధిలోని. ఆర్.యస్.నెం.601/1 లోని 285 చ.గ.లు ఉత్తరం వైపు 113.70 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు అందలి డోర్ నెం.13-7-6లో గల ఆర్‌సిసి డాబా ఆస్తినకు హద్దులు : ఉత్తరం : రాజా వీధి-24.00 అ.లు, తూర్పు : పెనుగొండ నాగభూషణం మొదలగు వారి ఇల్లు-40.00 అ.లు, దక్షిణం : కోమటి వెంకటరమణ గారి డాబా స్థలము-25.10 అ.లు, పడమర : యర్రింకి పాండురంగారావు గారి స్థలము-25.10 అ.లు,
రిజర్వు ధర : రూ.33,25,000/- | ధరావత్తు : రూ.3,32,500/-

కాకరపర్రు బ్రాంచ్ (03231) — ఫోన్ : 08819-231239

54 ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీ బొడ్డు నరసింహ మూర్తి, తండ్రి : బొడ్డు రాజారావు, ఇ.నెం.7-180. ఐలపర్రు రోడ్డు, సిద్ధాంతం. పెనుగొండ మండలం. పశ్చిమ గోదావరి జిల్లా. సహ-హామీదారు : 1) శ్రీ నేల్పూరి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : వెంకట రత్నం, సంత మార్కెట్ పంచాయితీ వీధి, కాకరపర్రు, పెరవలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, 2) శ్రీ బొడ్డు ప్రసాద్, తండ్రి : నరసింహమూర్తి, ఇ.నెం.7-180, ఐలపర్రు రోడ్డు, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.5,23,047/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం. ఆర్ఎస్ నెం.260/1. లో డోర్ నెం.7-180/1లో ఉన్న 138 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ బొడ్డు నరసింహ మూర్తి గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : శ్రీమతి బొడ్డు విజయ గారికి అమ్మకందారులు ఇచ్చిన స్థలం -54'10", తూర్పు : కొనుగోలు దారుల గోడ - 31'10", దక్షిణం : అమ్మకందారులచే శ్రీమతి కోలా ఉత్కరమ్మ & ఇతరులకు అమ్మబడిన స్థలం - 55'8", పడమర : శ్రీ మానేపల్లి నాగపండు గారి గోడ మరియు శ్రీమతి కోలా ఉత్కరమ్మ & ఇతరుల స్థలం.
ఐటమ్ నెం.2 : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం. ఆర్ఎస్ నెం.260/1. లో డోర్ నెం.7-180/1లో ఉన్న 35 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ బొడ్డు నరసింహ మూర్తి గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : అమ్మకందారునిచే శ్రీమతి నేలూరి సుబ్బమ్మ & ఇతరులకు అమ్మబడిన స్థలం-55'8", తూర్పు : కొనుగోలు దారుల గోడ - 6", దక్షిణం : అమ్మకందారుల స్థలం -55'8", పడమర: అమ్మకందారుల స్థలం -6".
ఐటమ్ నెం.3 : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్ఎస్ నెం.260/1 లో డోర్ నెం.7-180లో ఉన్న 31 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ బొడ్డు నరసింహ మూర్తి గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : శ్రీ బొడ్డు శ్రీనివాస్ గారి ఇల్లు-31', తూర్పు : ఐలపర్రు గ్రామం వెళ్ళు ఆర్ & బి రోడ్ - 9', దక్షిణం : శ్రీ బొడ్డు పరశురాముడు గారికి వాటాగా వచ్చిన స్థలం -31', పడమర : శ్రీ బొడ్డు నరసింహ మూర్తి గారి ఇల్లు-9' (ఐటమ్ నెం.1 & 2).
రిజర్వు ధర : రూ.40,26,000/- | ధరావత్తు : రూ.4,02,600/-

ఉండి బ్రాంచ్ — ఫోన్ నెం.08816-2762748

55 ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ కార్తికేయ ఆక్వా ట్రేడింగ్ కంపెనీ, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర., భాగస్వాములు : శ్రీమతి పెరుమాళ్ళ ఆలివేలు మంగతాయారు, శ్రీ పెరుమాళ్ళ ఫణి కుమార్, హామీదారులు : 1) శ్రీమతి పెరుమాళ్ళ ఆలివేలు మంగతాయారు, భర్త : పి.సత్య వరప్రసాద్, ఇ.నెం.2-9, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట, ఉండి-534199. 2) శ్రీ పెరుమాళ్ళ ఫణి కుమార్, తండ్రి : పి సత్యవరప్రసాద్, ఇ.నెం.2-9, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట,ఉండి-534199. 3) శ్రీ పి సత్య వరప్రసాద్, తండ్రి : పి.నరసింహరావు, ఇ.నెం.2-9, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట, ఉండి-534199.
బకాయి మొత్తం: రూ.51,27,444.52 పై., + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, మహదేవపట్నం గ్రామం మరియు గ్రామ పంచాయితీ నందు ఆర్ఎస్ నెం.96/1లో ప్లాటు నెం.25 మరియు 26, సమీప డి.నెం.లు 8-121 వద్ద ఉన్న 518.70 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస యోగ్యమైన భూమి మరియు భవనం యావత్తు ఆస్తి శ్రీమతి పి.ఆలివేలు మంగతాయారు గారికి చెందినది. హద్దులు : తూర్పు : నెగ్గేళ్ళ రామరాజు గారి స్థలం, పడమర : 40' వెడల్పు గల రోడ్, ఉత్తరం : 33' వెడల్పు గల రోడ్, దక్షిణం : ప్లాటు నెం.27.
రిజర్వు ధర : రూ.60,13,000/- | ధరావత్తు : రూ.6,01,300/-

ఇ-వేలం తేది మరియు సమయం: 28-03-2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లింకును సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల అమ్మకి ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(లు)కు, హామీదారు(లు)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 11-03-2023, ప్రదేశం : భీమవరం | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా